గిరిజనులకు తప్పని తాగునీటికష్టాలు

వానకాలంలోనూ గిరిజనులకు నీటి కష్టాలు తప్పలేదు. పది హేను రోజులుగా మిషన్ భగీరథ నీరు రాక సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం మెడుకుంద్యా తండాలోని గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కిలో మీటరు దూరంలోని చెరువు నుంచి తాగేందుకు నీటిని తెచ్చుకుంటున్నారు. చెరువు నీటిని వాడటం వల్ల పిల్ల లకు వాంతులు, విరేచనాలు, విషజ్వరాలు సోకుతున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు.
– వట్‌పల్లి

పట్టాల మధ్యలో మృత్యుంజయురాలు

వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండ లంలోని ఓ తండాకు చెందిన గిరిజన మహిళ ఆదివారం సాయంత్రం పనులు ముగించుకుని ఇంటికి వెళ్తు న్నది. నవంద్గి (బషీరాబాద్) రైల్వేస్టే షన్ సమీపంలో పట్టాలు దాటుతుం డగా.. వేగంగా గూడ్స్ రైలు దూసుకొ చ్చింది. దీంతో గమనించిన ఆమె ధైర్యం చేసి పట్టాల మధ్యలో పడుకు న్నది. రైలు వెళ్లిపోయాక పైకి లేచింది. దీంతో అక్కడ ఉన్న వారు ఆమె ధైర్యాన్ని మెచ్చుకున్నారు.
– బషీరాబాద్

మాట్లాడుతున్న బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు

మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం పెంచాలి

బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు

చిక్కడపల్లి, ఆగస్టు 25 : మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేల వేతనం ఇవ్వాలని బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఆది వారం ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.వెయ్యి వేతనం 3వేలకు పెంచారని గుర్తు చేశారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో వంట కార్మి కలకు 10వేలు ఇస్తామని మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్న రేవంత్‌రెడ్డి అమలుచేయ కుండా మోసగించారని మండిపడ్డారు. ధర్నాకు మల్కాజిగిరి ఎంపీ ఈటల మద్దతు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు హన్మాండ్లుచారి, ప్రధాన కార్యదర్శి బాబాయి, భా రతి, సంతోష, మంజుల, శేషన్న పాల్గొన్నారు.

మున్నూరుకాపుల మౌనదీక్ష

మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి జనాభా ప్రతిపాదికన తమకు అన్ని రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలని మున్నూరు కాపు కుల స్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలకేంద్రంలోని మున్నూరుకాపు సంఘ భవనంలో ఆదివారం మౌనదీక్ష చేపట్టారు.
– మద్నూర్

డెంగ్యూతో యువకుడి మృతి

విషజ్వరంతో చిన్నారి..

రామారెడ్డి/కొత్తగూడ, ఆగస్టు 25: రాష్ట్రంలో డెంగ్యూ, విషజ్వరాల బారిన పడి ప్రజలు ప్రాణాలు కోల్పోతూనే ఉన్నారు. ఆదివారం డెంగ్యూతో యువ కుడు, విషజ్వరంతో చిన్నారి మృతిచెం దారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్‌కు చెందిన చిలుక నరేశ్(28) ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో ఉంటున్నాడు. అతడికి మూడ్రోజుల క్రితం జ్వరం రావడంతో కామారెడ్డిలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్చారు. పరిస్థితి విషమించగా హైదరా బాద్‌కు తరలించగా అక్కడ చికిత్స పొం దుతూ ఆదివారం మృతిచెందాడు. మహ బూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం హనుమాన్‌తండాకు చెందిన భూక్యా రాజేందర్–సంధ్య దంపతుల కూతురు రూప(18 నెలలు)కు ఐదురోజుల క్రితం జ్వరం రావడంతో నర్సంపేటలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు తరలిస్తుం డగా మృతి చెందింది.

అమెరికాలో సూర్యాపేట జిల్లా వాసి మృతి

సూర్యాపేట, ఆగస్టు 25(ఆత్మ కూర్.ఎస్) : సూర్యాపేట జిల్లా ఆత్మ కూర్.ఎస్ మండలం పాతర్లపహాడ్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్ (39) అమెరికా లోని స్విమ్మింగ్‌పూల్‌లో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ప్రవీణ్ ఐదేండ్ల క్రితం టీచర్‌గా అమెరికా వెళ్లాడు. భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం 8 గంటలకు ప్రవీ ణ్‌కుమార్ సమీపంలోని స్విమ్మింగ్ పూల్‌కు వెళ్లి ప్రమాదవశాత్తు అందులో మునిగి మృతి చెందినట్టు అతడి భార్య కుటుంబ సభ్యులకు తెలిపింది.

నల్లగొండ దవాఖానలో మరో దారుణం

- డాక్టర్ల నిర్లక్ష్యంతో ప్రసవంలోనే శిశువు మృతి!
- ప్రైవేట్‌కు తరలిస్తుండగా అడ్డగించి ప్రసవం చేసిన వైద్యులు
- డాక్టర్లు, నర్సుల నిర్లక్ష్యమేనంటూ బాధితుల ఆందోళన
- కుర్చీలో గర్భిణి ప్రసవం ఘటన మరువక ముందే..

మీడియాతో మాట్లాడుతున్న బాధితురాలు శ్రీలత భర్త రాజు

రామగిరి, ఆగస్టు 25 : నల్లగొండ జిల్లా కేంద్ర దవాఖానలో మరో దారుణ ఘటన చోటుచేసుకు న్నది. కుర్చీలో గర్భిణి ప్రసవం జరిగిన విషయం మరువకముందే వైద్యులు, సిబ్బంది నిర్వాకంతో మరో మహిళ గర్భంలోనే శిశువు మృతిచెందింది. శ్రీలత భర్త రాజు మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. మాడ్గులపల్లి మండలం గారకుంట పాలేనికి చెందిన చెరుకుపల్లి శ్రీలతను ప్రసవం కోసం కుటుంబ సభ్యులు శుక్రవారం నల్ల గొండలోని మాతా శిశు సంరక్షణ కేంద్రానికి తీసు కొచ్చారు. శనివారం సాయంత్రం 6 గంటల వరకు వైద్యులు పట్టించుకోకపోవడంతో ఆందో ళన చెందిన బాధితులు ప్రైవేట్ దవాఖానకు తీసు కెళ్తుండగా సిబ్బంది, డ్యూటీ డాక్టర్ అడ్డగించారు. హడావిడిగా రాత్రి ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లి ఆపరేషన్ చేస్తుండగానే మగ శిశువు గర్భంలోనే మృతిచెందింది. సకాలంలో వైద్యం అందకపోవ డంతోనే శిశువు చనిపోయినట్టు బాధితులు ఆరో పిస్తూ ఆందోళనకు దిగారు. శిశువు శరీరంపై గాయాలున్నాయని, వైద్యుల నిర్లక్ష్యంతోనే మృతి చెందినట్టు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. గురువారం ఇదే దవాఖానలో 'కుర్చీలోనే ప్రసవం' ఘటనకు సంబంధించి అదనపు కలెక్టర్ పూర్ణచందర్ సంబంధిత డాక్టర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. దాంతో శనివారం డాక్టర్లు మూకుమ్మడిగా సెలవులు పెట్టడంతో వైద్య సేవలు కొనసాగలేదు. ఈ క్రమంలోనే శ్రీలత మాతాశిశు సంరక్షణ కేంద్రానికి రావడం.. సరైన సమయంలో వైద్యం అందక పోవడం, ఆపరేషన్ చేస్తున్న క్రమంలో శిశువు మృతి చెందడంతో ఈ దవాఖాన పేరు మరోమారు చర్చల్లోకి ఎక్కింది. రాత్రి నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి, దవా ఖాన ఎదుట ధర్నాకు దిగారు.

బాలికపై బాలుడి లైంగికదాడి

ఆసిఫాబాద్ టౌన్, ఆగస్టు 25 : 16 ఏండ్ల బాలుడు.. 13ఏండ్ల బాలికపై లైంగిక దాడికి పాల్ప డ్డాడు. ఈ ఘటన కుమ్రంభీం జిల్లా కేంద్రంలో ఆదివారం ఆలస్యంగా వెలుగుచూసింది. డీఎస్పీ సదయ్య కథనం ప్రకారం.. ఆసిఫాబాద్‌కు చెందిన ఓ బాలుడు మత్తు పదార్థాలకు బానిసయ్యాడు. ఈ క్రమంలో ఓ బాలికతో స్నేహం చేసి ప్రేమ పేరుతో దగ్గరయ్యాడు. ఇటీవల వీడియోకాల్ చేసి నగ్నంగా కన్పిస్తూ మాట్లాడాలని కోరాడు. మొదట ఒప్పుకోని ఆ బాలిక తర్వాత అంగీకరించింది. ఆమె ఫోన్‌లో నగ్నంగా కన్పించేలా స్క్రీన్ షాట్స్ తీశాడు. తరువాత ఆ ఫొటోలు చూపించి బ్లాక్‌మె యిల్ చేసి లైంగికదాడి చేశాడు. విషయం తెలుసు కున్న బాలిక తండ్రి 23న పోలీసులకు ఫిర్యాదు చేయగా, అతడిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్, ఇన్ చార్జి జువెనైల్ జస్టిస్ బోర్డు ఆసిఫాబాద్ కోర్టు ఎదుట హాజరుపర్చారు.

ప్రభుత్వ దవాఖానలో చెట్లు నరికివేత

ముథోల్, ఆగస్టు 25: ముథోల్‌లోని ప్రభుత్వ దవాఖాన ఆవ రణలో ఉన్న చెట్లను ఆదివారం నరికివేయడంపై భిన్నాభిప్రా యాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వం ఒక పక్క మొక్కలు నాటుమని పిలుపునిస్తుండగా మరోపక్క ఏపుగా పెరిగిన చెట్లను నరికివేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయం తెలు సుకున్న స్థానిక యువకులు దవాఖానకు వెళ్లి సిబ్బందిని ప్రశ్నిం చారు. అనుమతి లేకుండా చెట్లను నరకడం సబబు కాదని అన్నారు. చెట్లు నరికిన విషయం దవాఖాన సూపరింటెండెం ట్‌కు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం సంబంధిత శాఖ అధికారుల నుంచి అనుమతులు లేకుండా ఇలాంటి చర్యలకు పాల్పడడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయం ప్రభుత్వ దవాఖాన సూపరింటెం డెంట్ డాక్టర్ అనిల్ జాదవ్‌ను నమస్తే తెలంగాణ ఫోన్‌లో వివ రణ కోసం ప్రయత్నించగా ఎట్టకేలకు స్పందించారు. ఈ విషయం నాకు ఆలస్యంగా తెలిసిందని, చెట్లను నరికిన వ్యక్తికి కొమ్మలు తీసి వేయాలంటే చెట్లను పూర్తిగా తీసివేసినట్లు తన దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. అయితే చెట్లపై గబ్బిలాలు ఉండడంతో రోగులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలి పారు. కొమ్మలు తీసేయమని సదరు వ్యక్తికి చెప్పగా అర్థం కాక చెట్టును రికి వేసినట్టు తన దృష్టికి వచ్చిందని చెప్పుకొచ్చారు.

అశాస్త్రీయ పద్ధతులకు వ్యతిరేకం

ఎదులాపురం, ఆగస్టు 25 : మూఢనమ్మకాల ముసుగులో కొందరు బాబాలు చేస్తున్న మోసాలను ప్రజలకు వివరిస్తూనే సైన్స్ ప్రాముఖ్యతను తెలియజేస్తున్నారని విశ్రాంత బ్యాంకు మేనేజర్ వీరన్న అన్నారు. ఆదివారం ఆదిలాబాద్‌లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో జన విజ్ఞాన వేదిక మహాసభను నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరు కాగా... జిల్లా కార్య దర్శి రవీందర్ మూడు ఏండ్లలో వేదిక ఆధ్వర్యంలో నిర్వహిం చిన కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మూఢనమ్మకాలు పెరుగుతున్న క్రమంలో జన విజ్ఞాన వేదిక దానిపై అవగాహన కల్పించి సైన్స్‌ను తెలియస్తుందన్నారు. కేవలం ఆశాస్త్రీయ పద్ధతులకు వ్యతిరేకమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్య క్షుడు ప్రకాశ్, లిటిల్ ఫ్లవర్ కరస్పాండెంట్ దేవేంద్ర పటస్కార్, వేదిక జిల్లా అధ్యక్షుడు సంతోష్ కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

ఇంద్రవెల్లి, ఆగస్టు 25: ఇంద్రవెల్లి మండలం పిట్టబొంగురం గ్రామానికి చెందిన చాహకటి జంగుబాపు (30) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ సునీల్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం..చాహకటి జంగుబాపుకు 10 సంవత్సరాల క్రితం ఇచ్చోడ మండలం దాబా గ్రామానికి చెందిన సీతాబాయితో వివాహం జరిగింది. అప్పటి నుంచి సం తానం కలగలేదు. నాలుగు నెలల నుంచి జంగుబాపు మద్యానికి బానిసయ్యాడు. దీంతో భార్య సీతాబాయి మూడు నెలల క్రితం పుట్టింటికి వెళ్లిపోయింది. భార్య కాపురానికి రాకపోవడంతో పాటు సంతానం లేకపోవడంతో మరింతగా తాగుడికి బానిసయ్యాడు. శనివారం ఉదయం తాగిన మైకంలో వ్యవసా య చేసుకు వెళ్లి జంగుబాపు పురుగుల మందుతాగి స్పృహ కోల్పోయి పడి ఉన్నాడు. గమనించిన చుట్టుపక్కల రైతులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వెంటనే 108కు సమాచారం అందించి ఆదిలాబాద్‌లోని రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. మృత్యుడి అన్న జగ్గేరావ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సునీల్ తెలిపారు.

1న సర్వసభ్య సమావేశం

ఎదులాపురం, ఆగస్టు 25 : మాల సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశం సెప్టెంబర్ 1వ తేదీన నిర్వహించనున్నట్లు మాజీ అధ్యక్షుడు అల్లూరి భూమన్న తెలిపారు. ఈ సమావేశా నికి వేలాది మంది నాయకులు హాజరు కావాలని కోరారు.

పీహెచ్‌సీలో పిచ్చి మొక్కల తొలగింపు

పరిశుభ్రంగా దవాఖాన పరిసరాలు

దస్తురాబాద్, ఆగస్టు 25 : దస్తురాబాద్ లోని పీహెచ్‌సీ ఆవరణలో డాక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బ్లేడ్ ట్రాక్టర్ సహా యంతో పిచ్చి మొక్కలు, చెత్తను తొల గించి శుభ్రం చేశారు. దవాఖాన వెలుపల విద్యుత్ బల్బులు, ట్యూబ్‌లైట్లు ఏర్పాటు చేశారు. గదులను పరిశుభ్రం చేశారు. నీటి సరఫరాల పైపులకు సైతం మరమ్మతులు చేశారు.

ఏజెన్సీ బంద్‌ను విజయవంతం చేయండి

ఎదులాపురం, ఆగస్టు 25 : ఆదివాసీల సమస్యలు పరి ష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27వ తేదీన చేపట్టే ఏజెన్సీ బంద్‌ను విజయవంతం చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి ఆదిలాబాద్ రూరల్ మండలాధ్య క్షుడు మెస్రం కేశవ్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆదిలాబా ద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏజెన్సీ బంద్‌కు 9 తెగల ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థులు, కార్మికులు, వ్యాపారస్తులు, రాయిసెంటర్ మేడిలు, పటేళ్లు పాల్గొని బంద్‌ను విజయ వంతం చేయాలని కోరారు. సమావేశంలోమండల ప్రధాన కార్యదర్శి రాము, నాయకులు ఉయిక దినేశ్, సునీల్, గణేశ్, మర్సుకోల ఇంద్ర, బలిరాం, ఉయిక ప్రసాద్ పాల్గొన్నారు.

నార్నూర్, ఆగస్టు 25 : ఈ నెల 27వ తేదీన నిర్వహించ నున్న ఏజెన్సీ బంద్‌ను విజయవంతం చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ విద్యార్థి సంఘం మండల ప్రధాన కార్య దర్శి పెందూర్ సంతోష్ పిలుపునిచ్చారు. ఆదివారం గాది గూడలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి మరప గంగారాం, సలహాదా రుడు గోవింద్, లింగు, మెస్రం సంతోష్, భగవంత్‌రావ్, భారత్, విజయ్, నాగేందర్, యువకులు పాల్గొన్నారు.

ఐటీడీఏ పీవోకే విచారణ అధికారాలు ఇవ్వాలి

ఉట్నూర్, ఆగస్టు 25: గిరిజనుల సమస్యలు పరిష్కరిం చేందుకు ఐటీడీఏ పీవోకే సివిల్ సూట్ అధికారాలు ఇవ్వా లని రాంజీగోండ్ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగం విషంరావ్, మాజీ సర్పంచ్ బొంత ఆశారెడ్డి అన్నారు. ఆదివారం ఉట్నూర్‌లోని ప్రెస్‌భవన్‌లో వారు విలే కరుల సమావేశంలో మాట్లాడారు. గిరిజనుల సమస్యలు ఐటీడీఏ పీవోనే పరిష్కరిస్తారు. కాని ఇటీవల హైకోర్టు న్యాయమూర్తి సివిల్ సూట్ కేసులు ఐటీడీఏ పీవో పరిష్క రించేందుకు నిరాకరిస్తూ జిల్లా కలెక్టర్‌కు ఉదన్నారు. దీంతో గిరిజనులకు ఇబ్బందులు తలెత్తాయన్నారు. రాష్ట్ర గవర్నర్ చొరవచూపి పీవోనే సివిల్ సూట్ కేసులు పరి ష్కారం చేసే విధంగా చూడాలని కోరారు. సమావేశంలో నాయకులు కేశవ్‌రావ్, వెడ్మ కొద్దు, నిరంజన్, ఆత్రం ప్రకాశ్, పుర్క గజానంద్, మడావి బాలాజీ, భీంరావ్, భీమన్న, ఆత్రం కాశీరాం, ఆత్రం వెంకట్ పాల్గొన్నారు.

ఘనంగా అన్నాభావు సాఠే జయంతి

కుంటాల, ఆగస్టు 25 : పెంచికల్‌పాడ్ గ్రామంలో అన్నాభావు సాఠే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

ఏబీసీడీ వర్గీకరణ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ గంగాధర్, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, క్యాషియర్ ఉంబిరి ప్రభాకర్, సభ్యులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాస్త్రవేత్తల క్షేత్రస్థాయి పర్యటన

ఎదులాపురం, ఆగస్టు 25 : జైనథ్, తలమ డుగు మండలాల్లోని పలు గ్రామాల్లో ఆదిలాబాద్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ కే రాజాశే ఖర్, డాక్టర్ జీ శివచరణ్ ఆదివారం పర్యటిం చారు. పత్తి, సోయాబిన్, కంది పంటలను రైతు లతో కలిసి పరిశీలించారు. పత్తి పంటకు రసం పీల్చే పచ్చదోమ, తెల్లదోమ నివారణకు, సోయా బిన్ పంట కాయ తయారు దశలో ఉందని కాండం తొలిచే పురుగు, కాండం ఈగ నివారణకు, కంది పంటలో ఎండు తెగులు నివారణకు మందు లను వాడాలని రైతులకు సూచించారు.

గిరిజన విద్యార్థినికి గుండె ఆపరేషన్

ఉట్నూర్, ఆగస్టు 25: గిరిజన విద్యార్థినికి గుండె ఆపరేషన్ చేయించి ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా ఉదారత చాటుకున్నారు. వివరాలకు.. నేరే డిగొండ ఆశ్రమ పాఠశాలలో ఆరో తరగతి చదువు తున్న కుమ్రం బేబీ అనారోగ్యంతో బాధపడు తుంది. ఈ విషయం తెలుసుకున్న పీవో ఈ నెల 13వ తేదీన ఆదిలాబాద్‌లోని రిమ్స్‌లో వైద్య పరీ క్షలు చేయించారు. బేబీకి గుండెకు రంధ్రం ఉందని తెలియడంతో డీడీ వసంత్‌రావ్, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్, ఏటీడీవో అమిత్ చొరవతో ఈ నెల 19వ తేదీన హైదరా బాద్ కిమ్స్ దవాఖానలో గుండె ఆపరేషన్ చేయిం చారు. విద్యార్థిని ఇప్పుడు ఆరోగ్యంగా ఉందని అధికారులు తెలిపారు. విద్యార్థిని గుండె ఆపరేషన్‌కు ఐటీడీఏ పీవో చూపిన చొరవకు గిరిజనులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

గిడుగు జాతీయ పురస్కారానికి పరమేశ్వర్ ఎంపిక

సోన్, ఆగస్టు 25 : సోన్ మండలం జాఫ్రాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తొడిశెట్టి పరమే శ్వర్ గిడుగు జాతీయ పురస్కారానికి ఎంపిక య్యారు. ప్రముఖ సంఘ సంస్కర్త, సాహితీవేత్త గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భం గా తెలుగు భాష, సాహిత్యం, కళ, సేవా రంగా లలో విశిష్ట సేవలనందించిన వారికి జాతీయ స్థాయిలో ఇచ్చే పురస్కారానికి ఈ నెల 29వ తేదీన విజయవాడలో నిర్వహించే అవార్డుల కార్య క్రమంలో వీరికి ప్రశంసాపత్రం, జ్ఞాపికలతో 'గి డుగు రామ్మూర్తి జాతీయ సాఫల్యత పురస్కారా న్ని' అందించనున్నారు. వైజ్ఞానిక సౌరభాలు, మొ ల్లమాంబ సాహితీ వైభవం, అక్షర సౌరభం పుస్త కాలు రచించినందుకు తెగులు భాషా పరిరక్షణకు నిర్మల భారతి సాహితీ కళాక్షేత్రాన్ని స్థాపించి సాహి తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ఈ జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

బేల, ఆగస్టు 25 : సాంగ్వి గ్రామంలో జమాతే ఇస్లామి హిందూ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు. హైదరాబాద్ నుంచి డేర్ సంస్థ వైద్య బృందం నిపుణులు దాదాపు 100 మందికి పైగా వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో జమాతే ఇస్లామి హిందూ జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ ఎండీ నదీమ్ హర్షద్, మైనార్టీ మండల మాజీ ప్రెసిడెంట్ షేక్ మహ్మద్, జాకీర్, జావిద్ పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

జైనథ్, ఆగస్టు 25 : విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిం చాలని గిమ్మ పీహెచ్‌సీ డాక్టర్ సుచల అన్నారు. ఆదివారం పిప్ప ర్‌వాడ గ్రామంలో రెసిడెన్షియల్ పాఠశాలలో డెంగ్యూ పాజిటివ్ రావడంతో పిన్ పాయింట్ ఆక్టివిటీ, ఆంటీ లార్వెట్ ఆక్టివిటీస్, డ్రై డే ఆక్టివిటీ చేశారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రనాథ్, సూపర్‌వైజర్లు, పంచాయతీ కార్యదర్శి, బ్రీడింగ్ చెకర్, ఏఎన్ఎంలు, ఆశకార్య కర్తలు పాల్గొన్నారు.

మాజీ మంత్రిని పరామర్శించిన శ్రీహరిరావు

ఎదులాపురం, ఆగస్టు 25: మాజీ మంత్రి జోగు రామన్న అన్న జోగు పోతారెడ్డి ఇటీవల మృతి చెందాడు. ఆదివారం నిర్మల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీహరిరావు జిల్లా కేంద్రంలోని జోగు రామన్న నిసానికి చేరుకొని ఆయనను కలిసి పరామర్శించారు. శ్రీనివాస్, అరవింద్, ప్రశాంత్ ఉన్నారు.

60 గ్రాముల గంజాయి స్వాధీనం

ఎదులాపురం, ఆగస్టు 25 : ఆదిలాబాద్‌లోని రిమ్స్ వెను కల గాంధీనగర్‌కు చెందిన షమ్ము అలీయాస్ మోసిన్ గంజాయి అమ్ముతుండగా పట్టుకున్నామని టూ టౌన్ సీఐ సీహెచ్ కరుణా కర్ రావ్ తెలిపారు. అతని వద్ద నుంచి 60 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. గంజాయి నిర్ధారణ టెస్ట్ మిషన్ ద్వారా మొదటి కేసును నమోదు చేశామని తెలిపారు. ఎస్ఐ విష్ణు ప్రకాశ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొ న్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

ఎదులాపురం, ఆగస్టు 25 : ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పర్కోట చెరువు కట్టపై పేకాటాడుతున్న ఆరుగు రిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.15,920 స్వాధీనం చేసు కున్నట్లు వన్ టౌన్ ఎస్ఐ ఎస్ అశోక్ తెలిపారు. పక్క సమా చారం మేరకు సిబ్బంది కలిసి దాడి చేసి పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ఎదులాపురం, ఆగస్టు 25 : ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. కోలిపుర కాలనీకి చెందిన పోతలింగు ద్విచక్రవాహనంపై వెళ్తున్న క్రమంలో ఆదిలాబాద్ రూరల్ మండలం చాందా(టీ) గ్రామ బైపాస్ వద్ద ఆదివారం వాహన అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఆయన తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెం టనే స్థానికులు 108లో పోతలింగును రిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల కార్యాచరణ సమావేశం

ఎదులాపురం, ఆగస్టు 25 : ఆదిలాబాద్‌లోని బీసీ సంఘం భవనంలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు సంఘం ఉమ్మడి కార్యాచరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. ఈ నెల 27వ తేదీన మండల ఉద్యో గుల సమావేశం, అదేవిధంగా 28న సమగ్ర శిక్ష మహా ర్యాలీ, ధర్నా కార్యక్రమానికి విజయవంతం చేయాలన్నారు. సంఘం నేతలు రవీందర్, ప్రకాశ్, వెంకటి, దేవదర్శన్ పాల్గొన్నారు.

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల

సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం
శ్రీసాయిరామ్ - మల్కాజిగిరి
PRASAD'S ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇనిఆర్బిమాల్ - మాదాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పీవిఆర్ - ఎర్రమంజిల్
PVR పీవిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టిజ్ ఫ్లామ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్
Cinepolis బులు మాల్ - కూకట్‌పల్లి
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
SVC శివశక్తి ఎ/సి - కాప్రా
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్
Cinepolis సుధ - శాలిబండ
INOX ఏవాక్ - బంజారాహిల్స్
INOX జి.ఎస్.ఎమ్ - మల్కాజిగిరి
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX సత్వనెక్సస్ మాల్ - కూడిగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
INOX PRISM మాల్ - గచ్చిబౌలి
మిరజ్ సినిమాస్ - బిల్‌సుఖ్‌నగర్
మిరజ్ సినిమాస్ - ఆదిఎల్
మిరజ్ సినిమాస్ - చందానగర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మీనరసింహ - మియాపూర్
AMB ఎఎంబి - మౌలాలి
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME ప్రైమల్ - సనత్‌నగర్
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
SVC శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్నూల్
తారకరామ - కాచిగూడ
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN ఎం.జె.ఆర్ - నారాయణపల్లి
GPI జిపిఆర్ - కూకట్‌పల్లి
ASIAN ఎపియన్‌రాధిక - కాప్రా
ASIAN సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
AMB ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
MELTIQUE విజయలక్ష్మి - ఎల్‌బినగర్
TIVOLI టివోలి - సికింద్ర